యూరియా ఇవ్వనోడు

మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- తులం బంగారం ఇస్తాడా
- అడ్డిమార్ గుడి దెబ్బ సీఎం
- స్కూటీలు కాదు.. లూటీలు చేస్తున్నారు
- పాలమూరు ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశాం
- జిల్లాలను తొలగిస్తే అగ్గిపుట్టిస్తాం
- మహబూబ్‌నగర్ సర్పంచుల సన్మాన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త : సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీ గల మోసగాడు అని, జనాలను మోసం చేయాలని వాళ్లు అలా చేస్తేనే నమ్ముతారని మోసపోతారని గతంలో చాలా సార్లు ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పి మరి మోసం చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతులకు యూరియానే ఇవ్వలేని వాడు తులం బంగారం ఇస్తాడా అని ఎద్దేవా చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ లో సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పిస్తా హౌస్ ప్రధాన రోడ్డు మీదుగా బైక్ ర్యాలీ తో ఎంబిసి మైదానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ మైదానంలో కేటీఆర్ మాట్లాడారు. రైతులకు యూరియా కూడా ఇవ్వలేని సీఎం పాలమూరుకు ఏం చేస్తారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ హయాంలో రూ. 9500 కోట్లతో అమర రాజా కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, మరో 14 పరిశ్రమలు తీసుకువస్తే మీ ప్రభుత్వంలో ఎందుకు పరిశ్రమలను ముందుకు కొనసాగించలేదో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నిజం చెప్పారని తాము నిధులు లేక పెళ్లిలకు, పేరంటాలకు తిరుగుతున్నామని చెప్పారన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర కాంట్రాక్టర్ల కే టెండర్లు పనులు ఇస్తున్నారని మాట్లాడారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలకే నిధులు ఇవ్వని ముఖ్య మంత్రి సర్పంచులకు ఎలా ఇస్తాడని ప్రశ్నించారు. గెలిచిన సర్పంచులు ఉపసర్పంచులు ఎవ్వరు కూడా భయపడకూడదని త్వరలోనే మన ప్రభుత్వం వస్తుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కోడంగల్ తో సహా 14 సీట్లు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని కార్యకర్తలకు భరోసా నిచ్చారు. మనం సబ్జెక్ట్ మాట్లాడితే ఆయన సీఎం బూతులు మాట్లాడుతున్నారని, లాగులలో తొండలు ఇడుస్తా, కనుగుడ్లు పీకుతా.. అంటారని ఈ మాటలు ఎంతవరకు కరెక్ట్ ఆయన చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తును చూసి ఓటు వేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఓట్లు పూర్తి స్థాయిలో బీఆర్ఎస్ విజయం అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.

అడ్డగోలు హామీలిచ్చి గెలిచారు..

నేను మీ పాలమూరు బిడ్డను ఆశీర్వదించండి " అంటూ మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి సీఎం సీటులో కూర్చున్నారని కేటీఆర్ విమర్శించారు. మహిళలకు తులం బంగారం ఇస్తామనిచెప్పి, ఆ మాటనేఎత్తడం లేదని అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేస్తామని, ఆ మాటను ఎక్కడ ఎత్తడం లేదని కోటి మందిని కోటీశ్వరులు చేయాలంటే కోటి కోట్లు కావాలని అవి ఎక్కడి నుంచి సాధ్యమవుతాయని ప్రశ్నించారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి గద్దెనెక్కి కూర్చున్నారని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ రెండేళ్లు పూర్తి చేసుకున్న నేటికి అమలు చేయలేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. కొత్తవి అమలు చేయడం దేవుడు ఎరుగు ఉన్నవి కూడా అమలు చేయడం లేదని ఒక ఆడబిడ్డ ప్రసిద్ధి అయితే కేసీఆర్ కిట్టును బిడ్డను తల్లికి భరోసో కల్పించేలాఅందించడం జరిగిందని తెలిపారు. ఆడబిడ్డ పుడితే రూ. 13000 అందించి ఆదుకున్న ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. 46 లక్షల మందికి ప్రతినెలా రూ. 2000 పింఛన్ గత ప్రభుత్వం ఇచ్చేదని, కెసిఆర్ కేవలం అవ్వకు, తాతకు పింఛన్ ఇస్తున్నాడని తమకు అవకాశం ఇస్తే ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పినమాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ. 2వేలు కాదు రూ.4వేలు ఇస్తానన్న కాంగ్రెస్ వంద రోజుల్లో ఇస్తామని చెప్పి నేటికి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి బండపెట్టి తొక్కుతా అని ఎల్లప్పుడూ అంటుంటారని నిజానికి రైతన్న పండబెట్టి తొక్కారని రైతుబంధు రెండు పంటలు కాదు మూడు పంటలకు -మిగతా4లో..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

17న పాలమూరుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- సమీక్షించిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ నెల 17వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాకు విచ్చేసి, సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఐఐటి కళాశాల నిర్మాణం,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, శాశ్వత తాగునీటి సరఫరా, ఎంఎంఎస్ కళాశాల భవన నిర్మాణంవంటి అత్యంత కీలక అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలు మహబూబ్‌నగర్ జిల్లావిద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి మైలురాయిగా నిలవనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లు, భద్రతా చర్యలు,మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు, వివిధశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని,సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుధ్య చర్యలు, భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనతో మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు సమర్పించగా, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. సమావేశం అనంతరం, ఐఐటి కళాశాల నిర్మాణం చేపట్టనున్నచిట్టబోయినపల్లి ప్రాంతాన్ని, అలాగే ముఖ్యమంత్రి సభ నిర్వహించనున్న ఎంఎంఎస్ కళాశాల ప్రాంగణాన్ని ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్‌డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

నారాయణ పేట, జనవరి12 ప్రభాతవార్త: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటించి, వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించిన అనంతరం ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ముద్రణ కోసం ప్రింటింగ్ ప్రెస్‌లను గుర్తించడం వంటి పనులు పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ విడుదలయ్యేలోగా ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తుది ఓటరు జాబితా ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితా లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రకటించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు,స్టాటిస్టిక్ సర్వైలెన్స్ బృందాలు, సెక్టోరల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ-స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు సీఎస్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీఓ రామచందర్, మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, మక్తల్ కమిషనర్ శ్రీరాములు, నాగరాజు, శ్రీరాములు, శ్రీకాంత్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విసిలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పాల్గొన్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం

- ఎంపీ డాక్టర్ మల్లు రవి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త: పార్లమెంట్ నియోజకవర్గం ఆర్థిక ప్రగతితో పాటు ప్రజల సంక్షేమాన్ని సాధించాలంటే బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో అవసరమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి అన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే చిన్న పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించాలని ఆయన సూచించారు. ఉపాధి అవకాశాల పెంపుతో పాటు స్వయం ఉపాధి దిశగా ప్రజలను ముందుకు నడిపించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. సోమవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యోజన,పీఎంఈజీపీ, ప్రాథమిక రంగాలు,ఎంఎస్ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్థిక ప్రగతి, ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే చిన్న పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు సహకరించాలని సూచించారు.

ప్రజాసేవే మా లక్ష్యం

ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

సోమవారం ప్రజావాణిలో 15 ఫిర్యాదుల స్వీకరణ

వనపర్తి, జనవరి12 ప్రభాతవార్త: ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయము లో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 15మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యా దులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసు కొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 15 ఫిర్యాదుల్లో 09 భూతగాదాల ఫిర్యాదులు,03 భార్యభర్తల ఫిర్యాదులు 03 పరస్పర గొడవ లకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

బాధితులతో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

ఫిబ్రవరి 2 నుండి ఇంటర్ ప్రాక్టికల్స్

- ప్రాక్టిల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష
- పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి, జనవరి 12 ప్రభాతవార్త: ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించాలని షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనిఆదేశించారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య మాట్లాడుతూ పరీక్షల వివరాలను వెల్లడించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 21వ తేది వరకు ఉదయం 9నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ప్రాక్టికల్ పరీక్షలకు 5639 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వారిలో ఇంటర్మీడియట్ జనరల్ ద్వితీయ సంవత్సరం 3360మంది విద్యార్థులు, ఒకేషనల్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2279 పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల అనంతరం ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు మొదలై మార్చి 18వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

సిఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి12 ప్రభాతవార్త: సిఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మంది రంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సిఎం కప్ పోటీల నిర్వహణ,వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల విద్యాధికారులు(ఎంఈవోలు), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ)ల సమన్వయంతో గ్రామ, మండల, నియోజకవర్గ,జిల్లా స్థాయిలలో పోటీ లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పోటీల నిర్వహణకు గ్రామ,మండల, నియోజకవర్గ జిల్లా,రాష్ట్ర స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ పోటీలను ఈ నెల 17 నుండి పిబ్రవరి 23 వరకుగ్రామ నుండి రాష్ట్ర స్థాయి వరకు సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభానికి ముందు పాల్గొనే ప్రతి ఒక్క జట్లు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, వారి సంబంధిత విభాగాలలో తప్పనిసరిగా ఆన్‌లైన్ వెబ్సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. పిఈటిలు, క్రీడా సంఘాలు, ఈ క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులను,యువతను వెబ్ సైట్‌లో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే పోటీలు నిర్వహించే ప్రతి క్రీడా స్థలంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ మహిళా సమాఖ్య సంఘాలు అవసరం ఉన్న చోట స్థలం గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి రేపటిలోగా ఎంపిడిఓల ద్వారా ప్రతిపాదనలు పంపాలని ఏపిఎంలను ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం భవనం నిర్మాణంలో ఈజిఎస్ ద్వారా 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వీటిని మార్చి 31 లోగా పూర్తి చేయాలని సూచించారు. మండల సమాఖ్య భవనాలు లేని చోట కూడా భవనం నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు, వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రతి మండలం లో ఒక 100 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణంకు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.30 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఎంపిడిఓ ద్వారా గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలనిమండల ప్రత్యేక అధికారులకు సూచించారు. జిల్లాలో 139 పాఠశాలల్లో ఒక్కొక్క టాయిలెట్ కు 2 లక్షల రూల చొప్పున మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మండల విద్యాధి కారులు, ఎంపిడిఓలు,సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల తో మాట్లాడి ఫిబ్రవరి నెలాఖరు లోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 233 అంగన్వాడి కేంద్రాల్లో టాయిలెట్‌లు కావాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారని, ఒక్కొక్క టాయిలెట్ కు రూ. 52 వేలు వారంలోగా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వీటిని సిడిపిఓలు, సూపర్‌వైజర్ లు,ఎంపిడిఓల సమన్వయంతో ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు,రేపు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టి డ్రైన్ లు పూడిక తీయడం,పరిశుభ్రం చేయడం,చెత్త కుప్పలు,పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- విద్యుత్ అధికారులు పొలంబాట.. ప్రజా బాటలో ఉండాలి : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర,జనవరి12 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపుతామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిఅన్నారు. దేవరకద్ర మండలం, గోపన్ పల్లి గ్రామంలో చెరువు కట్టల పునరుద్ధరణ, సిసి రోడ్ల నిర్మాణానికి, గ్రామ చెరువు అలుగు కట్ట నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి మూడు రోజులు ప్రజా బాట పొలం బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం కింద ఆయా ప్రాంతాల్లో ఉన్నఏఈలు డీఈలుతప్పనిసరిగా వారానికి మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం, పొలంబాట ప్రజా బాటలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, పరిష్కరించాలని తెలిపారు. అధికారులు పొలాల్లో వంగిపోయిన విద్యుత్‌స్తంభాలు వేలాడుతున్న వైర్లు వంటి ప్రమాదకర పరిస్థితులను స్వయంగా పరిశీలించి, వెంటనే సరి చేస్తారని తెలియజేశారు. దీనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా 24/7 కాల్ సెంటర్ కూడా అందుబాటులో తీసుకొచ్చామని, 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. సురేందర్‌రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రముఖ వైద్యులతో గ్రామంలో నిర్వహించిన ఉచితం మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. తదనంతరం గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపికా రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,గోపన్‌పల్లిసర్పంచ్ బాల్‌రాజ్, పకిరన్న, రాంబాబు, బుచ్చన్న, వివిధ గ్రామాల సర్పంచ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ

గద్వాల జనవరి 12, ప్రభాతవార్త: ఔత్సాహిక క్రీడాకారులకు సీఎం కప్ గొప్ప అవకాశమని, జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం గద్వాల ఇండోర్ మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదనపు ఎస్పి శంకర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎం కప్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. చీకట్లో ఏదైనా వస్తువును వెతికేందుకు టార్చ్ లైట్లు ఎలా వినియోగిస్తామో అలాగే ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ టార్చ్ ర్యాలీ దోహదపడుతుందన్నారు. యువతకు తన సందేశాలతో జాగృతం చేసిన స్వామి వివేకానంద జయంతి రోజునే ఈ సీఎం కప్ కార్యక్రమం ప్రారంభించుకోవడం శుభసూచకమని పేర్కొన్నారు. స్వామీజీ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో వ్యసనాలను రూపుమాపి, నవ సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ నర్సింగ రావు మాట్లాడుతూ క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని ఆటలు ఆడేందుకు కేటాయిస్తే ఆనందంగా ఉండవచ్చన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రుల వైఖరిలోనూ మార్పు

కాగడా పట్టుకుని ర్యాలీ తీస్తున్న అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వచ్చిందని పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ చాలామంది ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి జోగులాంబ గద్వాల ఖ్యాతిని ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. ఉక్కు కండరాలు, దృఢమైన శరీరం కలిగిన యువత దేశాభివృద్ధికి అవసరమని పేర్కొన్న స్వామి వివేకానంద సూక్తులను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అదనపు ఎస్పీ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండడమే కాక మానసికంగానూ ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలుఉపయోగపడతాయన్నారు.గ్రామస్థాయిలో నుంచి మట్టిలో మాణి క్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయన్నారు. దేశంలో 140 కోట్లకు పైగా జనాభా ఉండగా అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించే క్రీడాకారుల సంఖ్య తక్కువగా ఉందని, యువత సీఎం కప్ ద్వారా అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఫలితంగా పుట్టిన ఊరుకు, దేశానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండాలని దాంతో ఏపని చేసినా విజయవంతంఅవుతుందన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు క్రీడాకారులకు సీఎం కప్ టీ షర్టులను అందజేశారు. అనంతరం టార్చ్‌ను వెలిగించి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, డివైఎస్ఓ కృష్ణయ్య, ఎస్ జిఎఫ్ జిల్లాఅధికారులు కార్యదర్శి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సమక్షంలో శ్రీనివాసులు, కార్యదర్శి బీసన్న, పలువురు పిఈటిలు, పీడీలు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

గద్వాల జనవరి 12, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయనఅధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు భూసేకరణ స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులతోపాటువివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

వివేకానంద స్ఫూర్తితో మెలగాలి

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర,జనవరి 12 ప్రభాతవార్త : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేవరకద్ర మండలం, గోపన్ పల్లి గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత ,దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని తెలియజేసి, దేవరకద్ర నియోజకవర్గ యువతకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి సర్పంచ్ బాల్ రాజ్, సురేందర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాంబాబు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

వార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మహేష్ గౌడ్

మద్దూరు, జనవరి 12 ప్రభాతవార్త : మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల తహసీల్దార్ మహేష్ గౌడ్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ వార్త దినపత్రిక సమాజంలో విశ్వసనీయమైన సమాచార మాధ్యమంగా ప్రజల మన్ననలు పొందుతోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. అలాగే ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వార్త దినపత్రిక ముందుండి పనిచేస్తోందని ప్రశంసించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చి,పరిష్కార దిశగా చొరవ చూపడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామన్న, అగ్రికల్చర్ ఆఫీసర్ పవన్ కుమార్, ఆర్ఐ అమరేందర్ శెట్టి, సాక్షి రిపోర్టర్ అంజయ్య, విజయ్ కుమార్, అమర్నాథ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన శివస్వాములు

మద్దూరు, జనవరి 12 ప్రభాతవార్త : ఉమ్మడి మద్దూరు-కొత్తపల్లి మండలం నిర్జింత గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతలు అందించే రక్తం అనేక విలువైన ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరాన్ని గ్రామ పెద్దలు ప్రారంభించగా, ముందుగా శివ స్వాములు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. యువత సమాజ సేవను బాధ్యతగా తీసుకొని రక్తదానం వంటి సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. గ్రామ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక బాధ్యతపై అవగాహన పెంచిందని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుజాత అంజిలయ్య, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, బాలరాజ్, విజయ్ కుమార్, నాగేష్ గౌడ్, వెంకట్ రాములు, రఫీ తిరుపతిరెడ్డి, శేఖర్ రెడ్డి, నందు, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న శివస్వాములు

సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తా

ఉప్పునుంతల, జనవరి 12 ప్రభాతవార్త: గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామస్తుల నుంచి సేకరించిన సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో చేపట్టని అభివృద్ధి పనులను గ్రామస్తుల సహకారంతో విడుతల వారీగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ పునరుద్ధరణ, విద్యుత్ దీపాలు, అదనపు విద్యుత్తు స్తంభాలు, గ్రామంలో ఉన్న మురుగునీరు చివరి దశలో ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యవసాయ పొలాలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వారి అభిప్రాయం మేరకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న మరుగు మీరు చేరుకునేలా చేసే విధంగా సమీక్ష, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామంలో మరింత ఉపాధి పెంచేందుకు కృషి, ఎస్సీ కాలనీలో ఉన్న ట్యాంకుకు గేటువాలు బిగింపు, గ్రామ మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి స్థలసేకరణ, గ్రామంలో పశువులు నీళ్లు తాగడానికి నీళ్ల కోట్ల నిర్మాణం, అచ్చంపేట నుంచి ఉప్పరిపల్లి మీదుగా తెల్కపల్లి వరకు బసు సౌకర్యం పెంపుపై చర్చించారు. అదే విధంగా గ్రామంలోని బీసీ కాలనీలో గత కొన్ని ఏళ్లుగా నుంచి లో ఒల్టేజీ సమస్యతో సతమవుతున్నారని సత్వరమే 20 కె.వి కెపాసిటీ గల ట్రాన్స్ఫార్మర్ బిగించాలని గ్రామసభలో తీర్మానించారు. ఉప్పరిపల్లి నుంచి బల్మూరు మండలం ఇప్పకుంటకు వెళ్లే మార్గంలో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పైప్ లైన్ లీకేజీ పరిశీలించారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి పైప్లైన్ లీకేజీలను పునరుద్ధరించాలని గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.గ్రామానికి చెందిన బూషి పాకుల బసవయ్యకు సొంత స్థలం లేక తన వ్యవసాయ క్షేత్రంలో పాక వేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. దీంతో స్థానిక సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు,గ్రామస్తులు బాధితుని వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.ఇందిరమ్మ ఇల్లు పథకం కింద లబ్ధిదారునికి ఇల్లు నిర్మించే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రేసోజు శ్రీనివాసా చారి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ రావు, ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారోజుఉమాపతి ఆచార్యులు,ఎఇఒ మహేష్,జిపిఒ రజిత, ఎఎన్ఎం నిర్మల,ఐశ్వర్య,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి

వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా ఎదుగుతారు : సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ జనవరి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశువైద్య శిబిరం వద్ద నూతనంగా పశువుల స్టాండ్ సర్పంచ్ శిరీష అల్వాల రాజశేఖర్ సహకారంతో ఏర్పాటు చేసిన మండల పశు వైద్య అధికారులు డాక్టర్ ఉష, డాక్టర్ వినయ్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కే.శిరీష అల్వాల రాజశేఖర్ రెడ్డి పాల్గొని పశువుల స్టాండ్ ప్రారంభించారు..ఈ సందర్భంగా డాక్టర్ ఉష మాట్లాడుతూ పశువులకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, 47 పశువులకు చికిత్స,15 దూడలకు నట్టల నివారణ మందులు తాగించటం జరిగిందని, 40 గొర్రెలు మరియు మేకలకు 50 కోళ్లకు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో పశువుల ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలని, ఏడాదికి ఒకపశువుకి ఒక దూడ వచ్చేలా చూసుకోవాలని, కృత్రిమ గర్భధారణ వల్ల గ్రామాలలో మేలు జాతి పశుసంపద పెరిగి తద్వారా తలసరి పాల ఉత్పత్తి పెరుగుతుందని డాక్టర్ ఉష పాడి రైతులకు చెప్పడం జరిగింది...గ్రామ సర్పంచ్ కే శిరీష రాజశేఖర్ రెడ్డి పశు పోషకలతో మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, పశువుల సంరక్షణలో పోషకలు తగ్గిన శ్రద్ధ చూపాలన్నారు.ఇలాంటి ప్రత్యేక పశు వైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగంచేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నరసింహ, వార్డు మెంబెర్స్, వెంకటేష్, పరుశురాముడు, సవారీ,గ్రామస్తులు,శివన్న, గోపాల్, ఉల్వనర్సింహ,శ్రీశైలం, కిష్టన్న,నర్సింలు,ఎర్రన్న, నడిపన్న, ప్రభాకర్, ప్రశాంత్, నాగరాజు, రమేష్, ఓంశంకర్, పశువైద్య సిబ్బంది ఎం. రాముడు, మధు తదితరులు పాల్గొన్నారు..

పశువుల స్టాండ్‌ని ప్రారంభిస్తున్న సర్పంచ్

జాతర మహోత్సవాలకు సిద్ధమవుతున్న గుడేబల్లూర్ హున్నలింగేశ్వర క్షేత్రం

కృష్ణ, జనవరి 12 ప్రభాతవార్త : ప్రతీ సంవత్సరం గుడేబల్లూర్ పుణ్యక్షేత్రంలో శ్రీ సద్గురు హున్న లింగేశ్వర స్వాముల వారి పేరిట అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈసారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని మఠాధిపతులు తెలిపారు. స్వాముల వారి సత్య సంకల్పము మేరకు బుధవారం 14.01.2026 రోజు కలశారోహన కార్యక్రమము, ఉచ్చాయ మహోత్సవం, 15.01.2026 రోజు సాయంత్రం స్వామివారి మహా రథోత్సవము, 17.01.2026రోజు సందేపు రాళ్ళ పోటీలు, పల్లకి, నందికోలు సేవా భజనా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో,పుష్పాలతో, సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు.వేలాదిగా తరలివచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడి ఆచారం. స్థానిక భక్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఈ రథోత్సవంలో పాల్గొనిస్వామివారి కృపకుపాత్రులవుతారు .ఈ జాతరకేవలం మతపరమైన వేడుకగానే కాకుండా, ఈ ప్రాంత సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.

హున్నలింగేశ్వర మఠాధిపతులు

రథోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

గృహజ్యోతి పథకం ప్రొసీడింగ్‌ల అందజేత

పేదలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు

నవాబు పేట, జనవరి 12 ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గృహ జ్యోతి పథకం ఉచిత కరెంటు 200 యూనిట్లలోపు కరెంట్ బిల్లు ప్రతి లబ్ధిదారులు ఎలాంటి బిల్లు కట్టవలసిన అవసరం లేదు.ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకంలో భాగంగా లబ్ధిదారులకు వచ్చిన జీరో బిల్లు ప్రొసీడింగ్ పత్రాలను నేరుగా వారి ఇంటి దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,విద్యుత్ శాఖ అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.మండల వ్యాప్తంగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ప్రొసీడింగులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. గురుకుంటలో సర్పంచ్ రవీందర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు రాజశేఖర్ గ్రామస్తుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తోందని ఈ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీల పథకాలలో ప్రతి ఒక్క పేదవారికి చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు పేద ప్రజలకు లబ్ధి చేకూరేలా అధికారయంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంక వెంకటయ్య చిర్ప సత్యం,కోట్ల రాజేష్ దేవని ఆనంద్,మండల విద్యుత్ శాఖ ఏఈ సంతోష్ కుమార్ నీలకంఠ,ఆనంద్,గొల్లరాజు, మరికంటి నర్సింలు,మల్లెపాగ రమేష్, గ్రామ లైన్మెన్ తిరుపతయ్య జూనియర్ లైన్మెన్ సత్యం,శివ, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

బిజెపి అభ్యర్థిత్వం కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్ జనవరి 12,ప్రభాతవార్త: త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు పట్టణ మున్సిపాలిటీ లోని 10 వార్డుల కోసం బిజెపి టికెట్ ఆశించే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా బిజెపి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి నగర అధ్యక్షులు మండల సురేష్ తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పది వార్డులకు సంబంధించి ఇప్పటికే పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాలు కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే ప్రతి వార్డు నుండి బిజెపి టికెట్ ఆశించే వారు తమ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కమిటీ ఆదేశాల మేరకు తగిన అభ్యర్థిని ఎంపిక చేసి బీఫారం అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మేరకు జిల్లా కమిటీ నాయకులు ఆనంద్, దేవరపల్లి ఆంజనేయులు, పుల్లరి రమేష్, అబ్దుల్ సమ్మద్ తదితరులకు దరఖాస్తు ఫారాలను అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు

ధన్వాడ నుంచి బైక్ ర్యాలీ

ధన్వాడ, జనవరి12 ప్రభాతవార్త: పాలమూరులో నిర్వహించనున్న కేటీఆర్ సన్మాన సభకు హాజరుకావడానికి ధన్వాడ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీగా సోమవారం ఉదయం బయల్దేరారు. మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో వార్డ్ సభ్యులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ధన్వాడ మండల పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సాగిన ఈ ర్యాలీలో శాంతి కుమార్, సుధీర్ కుమార్ రావు, కంసాన్‌పల్లి శంకర్, శివారెడ్డి, ఆంజనేయులు,తిరుమలేష్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

ఉప్పునుంతల, జనవరి12 ప్రభాతవార్త: మండలంలోని సదగోడు గ్రామంలో సోమవారం ఉచితంగా పాడి పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత పాడి పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. 92 పశువులకు చికిత్స అందించగా 31 పశువుల కు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించడం జరిగిందని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీంపాకుల గెలవమ్మజ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీం పాకుల గెల్వమ్మ,ఉప సర్పంచ్ వాడి శెట్టి రాధ, డా. ప్రవీణ్ కుమార్, సిబ్బంది శ్రీనివాసులు, అబీబ్, గోపాల మిత్రలు తిరుపతయ్య, అంజయ్య, శ్రీను, గోపాల మిత్ర సుపర్ వైజర్ గట్టు మురళీధర్ రెడ్డి,పాడి రైతులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమిష్టిగా నినదించాలి

మద్దూరు, జనవరి12 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెదిరిపాడు గ్రామంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ యం. కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక నష్టాలు కలుగుతాయని, ముఖ్యంగా కాలేయం, మెదడు, గుండె వంటి అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయం కూడా ఏర్పడవచ్చని హెచ్చరించారు. మొదట్లో ఆకర్షణగా అనిపించినా, క్రమంగా వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. యువత తమ శక్తిని చదువు, క్రీడలు, కళల వంటి సానుకూల కార్యకలాపాల వైపుమళ్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ నాగమణి, స్వాతి, లాలమ్మ, శారద, సుమిత్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి ఆశయాలను కొనసాగించాలి

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్

నారాయణ పేట, జనవరి 12 ప్రభాతవార్త: నారాయణ పేట ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్ సమీపంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సుమారు 70 మంది స్వచ్ఛంద దాతలు రక్తదానం చేశారు. కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్ 68వ సారి రక్తదానం చేసి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ స్వామి వివేకానందుని ఆశయాలు, అడుగుజాడల్లో నడుస్తోందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరానికి స్పందించి పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.స్వామి వివేకానందచికాగో ఉపన్యాసాన్ని స్మరించుకుంటూ, దేశ భవిష్యత్తుకు యువత మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేణుక, శివకుమార్, కళాశాల అధ్యక్షుడు తరుణ్ చరణ్ రెడ్డి, వివేకానంద రెడ్డి, చరిత్ర, సందీప్, అభి తదితర

ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

ప్రియాంకగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు కేక్‌కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఎంపీగా పార్లమెంట్ లో కింద ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారని అన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్‌గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ అనేక సభల్లో పాల్గొని కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో తనవంతుపాత్ర పోషించారని అన్నారు. ఆమె భవిష్యత్తులోమరెన్నోపదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చంద్ర కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలువసంత,డీసీసీ మీడియా సెల్‌కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్‌అలీ, ఫయాజ్, రాములు యాదవ్, ఫక్రు, బాలస్వామి, ప్రవీణ్, పీర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో బీఆర్ఎస్ బైక్‌ర్యాలీ

- కేటీఆర్ సభకు తరలిన గులాబీ దండు

భూత్పూర్,జనవరి 12,ప్రభాతవార్త: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల కేటీఆర్ సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంబీసీ గ్రౌండ్స్‌లో నూతన సర్పంచులు,ఉపసర్పంచుల సన్మానం,మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభకు విచ్చేసిన నేపథ్యంలో కేటీఆర్ సభకు భూత్పూర్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తూ తరలి వెళ్లారు.బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తార్ బస్వరాజ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు సత్తార్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్ (టీఎంగౌడ్),ఆల శ్రీకాంత్‌రెడ్డిల నేతృత్వంలో నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.జిల్లా కేంద్ర శివారులోని ఎస్వీఎస్ ఆసుపత్రి బైపాస్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భూత్పూర్ యువజన విభాగం అధ్యక్ష,ఉపాధ్యక్షులు బాలకోటి,గడ్డం ప్రేమ్‌కుమార్‌లతో పాటు నాయకులు మనెమోని సత్యనారాయణ,మేకల సత్య నారాయణ,మొల్గర నర్సింహులుగౌడ్, నరేష్‌గౌడ్, మూష బాలస్వామి,గడ్డం రాములు,మొహ్మద్ సాధిక్,సత్తార్ అశోక్‌గౌడ్,గొదుగు వెంకటరాజు, సత్తార్ తిరుపతయ్యగౌడ్,వడ్ల బ్రహ్మయ్య,గడ్డం భీమస్వామి,వడ్లబాలస్వామి,మండి ఆటో వెంకటయ్య, మాల విఠల్‌దాస్ వెంకటేష్,చీపుర్ల తిరుపతయ్య,మొహ్మద్ ఆహ్మద్,మొహ్మద్ యాసిన్,మొహ్మద్ ఖదీర్,మొహ్మద్ ఖాసిం పాల్గొన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో మండల కేంద్రానికి ప్రధాన రహదారి పనులు ప్రారంభం

రహదారి పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కృష్ణ, జనవరి 12 ప్రభాతవార్త : కృష్ణ గ్రామానికి ప్రధాన రహదారి పనులను మంత్రి డా. వాకిటి శ్రీహరి చొరవతో స్థానిక సర్పంచ్ సోలాపూర్ నాగేష్, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. శ్రీ క్షీరలింగేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి ఆదేశాల మేరకు ఈ రహదారి పనులు ప్రారంభించామని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేష్మా, కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, గ్రామ వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

అమరచింత జనవరి12, ప్రభాతవార్త: మునిసిపల్ పారిశుద్ధ కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాలీచాలని వేతనాలతో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న వేతనాలు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా వేతనాలు లేక పారిశుద్ధ కార్మికులు కుటుంబాలను పోషించకోవడానికి అప్పుల పాలవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పారిశుద్ధ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్న స్థలానికి మునిసిపల్ కమిషనర్ చేరుకొని సిఐటియు నాయకులతో చర్చలు జరిపారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల కు ఒక్క నెల వేతనము రెండు రోజులలో చెల్లించి మూడు నెలల వేతనాలు ఈనెల 25 న ఇస్తామని కమిషనర్ మున్సిపల్ కార్మికులకు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలోమహంకాళి ప్రభాకర్, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, చిన్న, కథలప్ప, కాకి శ్రీనివాసులు, బాలకృష్ణ, అల్లి పాషా, రాజశేఖర్, మహేందర్, లక్ష్మన్న, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

జక్కంపల్లి చెరువు నుంచి యాసంగి పంటకు నీటి విడుదల

యాసంగి పంటకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

మద్దూరు,జనవరి12 ప్రభాతవార్త: ఉమ్మడి మద్దూరు కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో యాసంగి పంట సాగుకు రైతుల విజ్ఞప్తి మేరకు జక్కంపల్లి చెరువు నుంచి సోమవారం నీటిని విడుదల చేశారు. గ్రామంలోని రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడంతో యాసంగి పంటకు ఊరట లభించిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మత్స్య శాఖ అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, అనంత్ రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొని చెరువు నుంచి నీటిని విడుదల చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమయానికి నీటి విడుదల చేయడం వల్ల పంటలు సకాలంలో సాగు చేసుకునే అవకాశం ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి చెరువుల సంరక్షణ అత్యంత కీలకమని, భవిష్యత్తులోనూ రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. నీటి విడుదలకు సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.25 కోట్లతో అత్యాధునిక స్థాయిలో క్రీడా ప్రాంగణం

అత్యాధునిక క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు సర్వే చేస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ పాడి పశుసంవర్ధక డైరీ మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ పట్టణంలో క్రీడా ప్రాంగణము ఆవరణలో రూ. 25 కోట్లతో ఏర్పాటు చేయబోతున్న అత్యాధునిక స్టేడియం రూపకల్పనకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ ఇంజనీరింగ్ విభాగం నుంచి అధికారులు, పంచాయతీ రాజ్, రెవెన్యూ విభాగాల డీఈలు, స్థానిక అధికారులతో కలిసి గ్రౌండ్ ఆవరణలో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి సకల హంగులతో చేపట్టనున్న స్టేడియం రూపకల్పనకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆలోచన మేరకు మక్తల్ స్టేడియంలో అన్ని రకాల విభాగాల క్రీడా సదుపాయాలుఉండే దిశగా అత్యాధునిక స్థాయిలో రాబోయే తరాలకు సైతం అందుబాటులో ఉండే విధంగా స్టేడియం ఏర్పాటు చేయాలన్న మంత్రి శ్రీహరి కల అతి త్వరలోనే సాకారం కాబోతుందని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎ. రవికుమార్ తెలిపారు. సర్వేలో అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు అస్ముద్దీన్,బోయ నరసింహ,అధికారులునాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

రెండు కోట్ల వ్యయంతో మైనార్టీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

అచ్చంపేటలో మైనారిటీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

ఉప్పునుంతల, జనవరి 12 ప్రభాతవార్త: ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం అందిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డా. మల్లు రవి అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో రూ. 2కోట్లతో నూతనంగానిర్మిస్తున్నటువంటి మైనార్టీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. అనంతరం అచ్చంపేట పట్టణ మజీద్ కమిటీ తోపాటు ముస్లిం సంఘాలు, తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీ కృష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవిని శాలువా లు కప్పి ఘనంగా సన్మానించారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు అండగా నిలుస్తామని ప్రత్యేక కృషితో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసిన తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా.చిక్కుడువంశీకృష్ణ,నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవి చేసిన కృషి అభినందనీయమని మైనార్టీ పెద్దలు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

నేను పుట్టిన గ్రామానికి ఎంతైనా సేవ చేస్తా

■ పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి ■ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.2లక్షల నజరానా

నవాబుపేట,జనవరి12 ప్రభాతవార్త: నా సొంత ఊరి ప్రజల కోసం ఎంత సేవ చేయడానికైనా వెనకాడనని ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీజన్4క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.2లక్షల నజరానా ఇచ్చి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. మండల పరిధిలోని గురుకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా మన్నే జీవన్‌రెడ్డి హాజరయ్యి అక్కడి క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని,సరదాగా బ్యాటింగ్ చేశారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలలో గెలుపు,ఓటములు సహజమేనని,ఆటలలో క్రీడాకారులు ముఖ్యంగా క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని కోరారు. నేను పుట్టి పెరిగిన ఊరి కోసం నా ప్రజల కోసం ఏదైనా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రికెట్ ప్రీమియం సీజన్ 4కు2లక్షల రూపాయలు స్పాన్సర్ గా మన్నే జీవన్ రెడ్డి అడిగిన వెంటనే అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజలకు ఎలాంటిఅవసరం వచ్చిన నేనున్నానంటూ స్పందించి వారికి కావలసిన సహాయం చేసే దయాగుణం గల నాయకుడని యువకులు కొనియాడారు.మొదటి బహుమతి 25000,వేలురెండవబహుమతి 15000గాప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,డిప్యూటీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు యువకులు సైదులు పాల్గొన్నారు.

అత్యాధునిక వసతులతో గ్రామపంచాయతీ నిర్మాణం

నవాబుపేట, జనవరి 12 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల్లో కార్యాలయ భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నామని త్వరలోనే గ్రామపంచాయతీ భవనంలో సేవలు ప్రారంభిస్తామని కారుకొండ సర్పంచ్ ఆల సంతోషి భూపాల్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ రాములు అన్నారు. మాజీ ఎంపీటీసీ విక్రమ్, శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవతో జిపి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సోమవారం నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలతో పాలన మరింత సౌకర్యవంతం కానున్నది. ఇప్పటి వరకు గ్రామపంచాయతీలకు కార్యాలయాలు లేకపోవడంతో సరైన సౌకర్యాలు లేక సర్పంచ్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడేవారని చెట్ల కింద, పాఠశాలల ఆవరణలో సమావేశాలు, గ్రామ సభలు నిర్వహించాల్సి వస్తుంది. ప్రస్తుతం భవనాన్ని రూ.19 లక్షలతో అత్యాధునికంగా నిర్మిస్తుండగా తిప్పలు తప్పనున్నాయి.సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులకువేర్వేరుగదులు, రికార్డులను భద్ర పరిచేందుకు మరో గదిని నిర్మిస్తున్నారు. మరోవైపు సమావేశ మందిరం, మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపడుతున్నారు. ఇన్నాళ్లు మా గ్రామ పంచాయతీకి పక్కా భవనం లేదు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం వేగంగా సాగుతుంది. త్వరలో అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఆల సంతోషి భూపాల్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ విక్రమ్, శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి ఉన్నారు.

రాయవరంలో వీధిలైట్లు ఏర్పాటు : సర్పంచ్ పబ్బతి శ్రీనుయాదవ్

రాయవరంలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్

లింగాల, జనవరి 12 ప్రభాతవార్త: సర్పంచులు లేక గత రెండేళ్లుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో వీధిలైట్లు లేక గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, చీకట్లు తొలగించడానికి వీధిలైట్లు ఏర్పాటు చేస్తునట్లు సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ అన్నారు. సోమవారం లింగాల మండలంలోని రాయవరం గ్రామంలోని పలు కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు విడుతల వారిగా పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మంచీనీటి సరఫరా విషయంలో ప్రత్యేక చోరవ తీసుకుంటానని ఆయన తెలిపారు. విద్యుత్ వైర్లు సమస్య ఉన్న దగ్గర వాటిని బాగు చేయించి ఏలాంటి సమస్య పరిష్కారం చేస్తానని తెలిపారు. రోడ్లు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలు తొలగించే పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

◆ కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్

షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై ఎస్ఎం.నవీద్

కృష్ణ,జనవరి 12 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న చైనా మాంజా (నైలాన్ దారం) వినియోగాన్ని అరికట్టేం దుకు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కఠిన చర్యలు చేపట్టామని కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.ఎం. నవీద్ ఆధ్వర్యంలో కృష్ణ పోలీసులు గాలిపటాలు విక్రయించే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయా అనే విషయంపై సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో చైనా మాంజా లభిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. చైనామాంజా వాడకం వల్లద్విచక్ర వాహనదారులు, పక్షులు, చిన్నపిల్లలు తీవ్ర ప్రమాదాలకు గురయ్యే అవకాశంఉందని తెలిపారు. ఇప్పటికే చైనామాంజా విక్రయం, వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయాన్ని గుర్తు చేస్తూ, వ్యాపారులు నిషేధిత వస్తువులు విక్రయించకుండా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అలాగే ప్రజలు కూడా చైనా మాంజా కొనుగోలు చేయకుండా, సంప్రదాయ పత్తి దారంతో తయారైన గాలిపటాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా చైనామాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పండుగ సమయంలోనూ ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్సై స్పష్టం చేశారు.

అక్షరాలు దిద్దించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్

4వ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం

మల్దకల్ జనవరి 12,ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా యూనిట్ 1 నేతువానిపల్లి,యూనిట్ 2నేతువానిపల్లి తండాలలో వాలంటీర్లు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా మొదటఆయా గ్రామాలలో ర్యాలీ ద్వారా ఓటుహక్కు వినియోగం,అక్షరాస్యత పైన,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్నికాపాడుకోవాలని చెప్పి తెలియజేసే అవగాహనర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయనగొప్పతనాన్ని వాలంటీర్స్‌కు తెలియచేయడం జరిం గింది. శ్రమించడం ,జ్ఞానాన్ని పొందడం ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఆయన నుంచి నేర్చుకోవాలి అన్నారు. తదుపరి నేతువానిపల్లి, నేతువానిపల్లి తండాలలో ప్రధాన రహదారుల గుండా ఉన్న కంపచెట్లను,మురికికాలువలు శుభ్రంగా చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో సర్వే ద్వారా నిరక్షరాశ్యత ఎక్కువగా ఉంది అని గ్రహించిన వాలంటీర్‌లు కనీసం ఇద్దరికి సంతకం నేర్పించాలి అని గ్రహించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది.ఆయా కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ ,మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్ 1 రామాంజనేయులు గౌడ్ ,యూనిట్ 2 భాగ్యలక్ష్మి, ఆర్ఎస్ఎస్ నుండి ముఖ్య వక్తలుగా శ్రీకాంత్, రంగస్వామి, తిరుమలేష్, వాలంటీర్లు గ్రామ యువత పాల్గొన్నారు.

ఉబ్బడి తండా గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : సర్పంచ్

కోయిలకొండ జనవరి 12,ప్రభాతవార్త: కోయిలకొండ మండలం ఉబ్బడి తండా గ్రామపంచాయతీని గ్రామస్తుల అందరి సహకారంతో అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ హరి సింగ్ నాయక్ స్పష్టం చేశారు.గ్రామపంచాయతీలో సోమవారం తొలిసారిగా గ్రామసభ నిర్వహించారు గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ రెండవసారిగా సర్పంచ్ గా నన్ను గెలిపించిన గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోవిందు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు బుజ్జి బాయ్, హాని మీబాయ్, మంగమ్మ, నార్యానాయక్, ఏ ఈ ఓ నరేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోండి : రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి .గోపాలం

మక్తల్ టౌన్, జనవరి12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు,వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్ మైదానంలో ఈనెల18న ఆదివారం డైరెక్ట్‌గా రాష్ట్రస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికలకు, సీనియర్ మహిళ పురుషులకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించి, క్రీడా ప్రతిభను చాటిన వారిని జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక చేసి, ఫిబ్రవరి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ లో జరుగు సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ఆసక్తిగల బాల బాలికలుఆధార్‌కార్డు,బోన ఫైడ్,క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని, రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు ప్రతి ఒక్కరూ రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించాలని బి.గోపాలం తెలిపారు.3 క్యాటగిరీలలో జిల్లా నుండి 9 మంది బాలికలు,9 మంది బాలురు మాత్రమే పాల్గొనాలని, క్రీడాకారులు ఈనెల 17న శనివారం సాయంత్రం 4గంటలకు తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్ యందు, క్రీడల నిర్వహణ కార్యదర్శి ఎం. రాములు పి ఈటి(99513 43432) కి రిపోర్టు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం,జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. మిగతా వివరాలకు 7702713139, 966 6745851 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఆవంచలో పతంగుల పంపిణీ

నాగర్‌కర్నూల్, జనవరి12 ప్రభాతవార్త: ఆవంచ గ్రామంలో యువ జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని చిన్నారులకు పతంగులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల గట్టు చంద్రకళా మోహన్‌రెడ్డి, ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి, విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవ్ గ్రామ యువకులు, పెద్దలు, యువ జాగృతి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సొంత నిధులతో వీధిలైట్లు ఏర్పాటు

మద్దూరు, జనవరి12 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పొర్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పొర్లకుంట తండా,గాజులకుంట తండా, క్షత్రియ నాయక్ తండా,ఒంటి గుండు తండాగ్రామాల్లో సర్పంచ్ ఆర్.దశరథ్ నాయక్ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ నాలుగు తండాలలో స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాల్లో రాత్రివేళ భద్రత, సౌకర్యాలు మెరుగుపరిచారు. అలాగే గాజులకుంట తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో పెరిగిన ముళ్లపొదలు, చెత్తను జేసీబీ సహాయంతో తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగాఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయబాయి, పంచాయతీ కార్యదర్శి సంగీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ నాయక్, కిషన్ నాయక్, లోక్య నాయక్, హీరామాన్, రాఘవాచారి, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బెక్కెం రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

వీపనగండ్ల జనవరి 12, ప్రభాతవార్త: మండల కేంద్రం నుండి బెక్కెం రోడ్డు పనులను వీపనగండ్ల సర్పంచ్ మీసాల పార్వతమ్మ టెంకాయ కొట్టి పూజ చేసి ప్రారంభించారు. సోమవారం నాడు ఈ పనులను ప్రారంభం చేయగా గతసంవత్సరం 8వ నెలలో తెలంగాణ రాష్ట్ర

వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త: దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు, ఉపన్యాసాలు ప్రపంచ నలుమూలల వ్యాపించాయని చెప్పారు. యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా యువజన సర్వీసు క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా అధికారులు డీఈఓ రమేష్ కుమార్, నర్సింగ్ రావు, చిన్న ఓబులేష్, శ్రీరాములు, అరుణ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త: భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వివేకానంద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకనంద విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద జయంతిని యువజన దినోత్సవంగా జరుపుకుంటారని, యువకులు ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివేకానంద జిల్లా కమిటీ సభ్యులు కోటేశ్వర్‌రెడ్డి, భాను ప్రసాద్‌పిచ్చయ్య, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు చీరాల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట, జనవరి 12 ప్రభాతవార్త: యువతకు ఆదర్శనీయుడు స్వామి వివేకానందుడని ఆయన అడుగుజాడల్లో యువత పయనించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం 163 స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నెల్లికొండి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుకన్య యాదయ్య, గ్రామ అధ్యక్షులు కృష్ణ కుమార్ రెడ్డి, గ్రామస్తులు విజయసింహ తదితరులు ఉన్నారు.

లాల్‌కోటాలో: గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి ఓయు జేఏసి నాయకులు డా. జానకిరామ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోయిన్, కావలి ఆంజనేయులు, కావలి మల్లేష్, శ్యామ్, భగవంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అయిజ జనవరి 12, ప్రభాతవార్త: మండలపరది లోని సంకాపురం గ్రామంలో స్వామి వివేకానంద 164 వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివేకానంద విగ్రహానికి గ్రామ సర్పంచ్ రాజీవ్ జాగీర్దార్ ఆధ్వర్యం లో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజీవ్ జాగీర్దార్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,రామకృష్ణ సేవాసమితి సభ్యులు వెంకట్రాములు, సత్య నారాయణ, సూర్యనారాయణ, గోపాల్,జయరాములు, దేవర గోపాల్, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అలంపూర్ జనవరి 12, ప్రభాతవార్త: ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వెనకాల ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి అంబేద్కర్ కాలనీవాసులు కులమాలవేసి ఘనంగానివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం శరత్ బాబు,ఓబిసి రాష్ట్రఫోగ్రామ్‌కో కన్వీనర్ జంగం నాగమల్లయ్య పట్టణ ఉపాధ్యక్షుడు మద్దిలేటి పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ దళిత మోక్ష అధ్యక్షుడు కోటన్న సతీష్ గారు మైనార్టీ మోక్ష అధ్యక్షుడు మాలిక్ భాష గుర్నాథ్ రెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

శ్రీరంగాపూర్, జనవరి 12 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండలంలోని షేర్ పల్లి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వివేకానంద యూత్ రక్తదాన శిబిరంను నిర్వహించి వివేకానందుని స్ఫూర్తితో యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేర్ పల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,రామచందర్,చీర్ల నాగ రాజు, విష్ణు ముదిరాజు, బహుజన రమేష్ రామరాజు,వాడ్ మేంబర్ ఎండి నవీద్,సంపత్ గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోయిలకొండ జనవరి 12, ప్రభాతవార్త: సమాజం లోని యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన కోయిలకొండ లోని స్వామి వివేకానంద చివరస్తా ప్రాంతంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలన్నారు. స్వామి వివేకానందుడు సమాజానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బిజినేపల్లి,జనవరి 12 ప్రభాతవార్త: దేశ జాతిని జాగృతం చేస్తూ నేటి యువతే దేశ భవిష్యత్తు కు పునాది అని యువతలో స్ఫూర్తి నింపుతూ మన దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా ఇనుమడించేలా చేసిన విశ్వగురువు స్వామి వివేకానంద అని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సేవ ప్రముఖ్ శివశంకర్ జి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం పాలెం, ఖానాపూర్ తదితర గ్రామాల్లో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పతాంజలి యోగ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్పరి శివుడు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఆత్మకూర్ జనవరి 12, ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో స్వామి వివేకానంద స్వామి 164వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద స్వామి సేవా సమితి ఆరేపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద స్వామి జయంతి వేడుకల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 25 మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గ్రామ సర్పంచ్ వి రామచంద్రయ్య తదితరులు మాట్లాడు తూ స్వామి వివేకానంది జీవిత ఆశయాలను కొనసాగించేందుకు యువతీ యువకులు తమ వంతు శక్తివంతన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ అనసూయమ్మ యుగంధర్ రెడ్డి కత్తెపల్లి సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి అఖిలపక్ష పార్టీల చెందిన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లింగాల, జనవరి12 ప్రభాతవార్త: యవత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్పి వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సలేశ్వరం సురేందర్ రావ్, గోవర్ధన్ చారి, నరేష్, సురేష్, శ్రీను, అశోక్, శివాజీ, శేఖర్, రామ్ చెందర్, నవీన్ ,రవి, శేఖర్, తులసిరామ్, శేషు, శ్రీను, కోరుపల మహేష్, జరుపుల శ్రీను,హరీష్, పర్వతాలు, వీరయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా బ్యాంకర్లు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా స్వయం ఉపాధి,గ్రామీణ ఆర్థికాభివృద్ధికి రుణాల మంజూరులో వేగంపెంచాలని కోరారు.గత సంవత్సరం 5241 మందిలబ్ధిదారులకు 502 కోట్లు రూపాయల రుణాలు ఇవ్వడంపై బ్యాంకర్లను ఎంపీ మల్లురవి అభినందించారు.పిఎంఈజిపి ద్వారా జిల్లాలో 63 యూనిట్లలకు 184.06 కోట్ల రూపాయలు రుణాలు విడుదల చేశారని,ఇదేవిధంగా రానున్న సంవత్సరాల లో కూడా ప్రజలకు మరింత ఎక్కువ మొత్తంలో రుణాలు అందజేసిన బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చొరవతో ప్రజలకు అవగాహన కల్పించి బ్యాంకర్లు తో అనేక పర్యాయాలు సమావేశంలో నిర్వహించి అత్యధికంగా రుణాలు అందిన కృషి చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీడాక్టర్ సంగ్రామ్ సింగ్‌జీపాటిల్ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవల్లో భద్రత, ప్రజలకు అవగాహన కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వంప్రజల సంక్షేమానికి అనేక రకాల పథకాలను అమలు చేస్తుం దని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకర్లు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్,వివిధబ్యాంకుల ప్రతినిధులు,బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి మహర్దశ

● మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, జనవరి 12 ప్రభాతవార్త: కొల్లాపూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోనీ కొత్త మున్సిపల్ భవనపనులు పర్యవేక్షించారు.త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకుఆదేశించారు.ఈ కార్యక్రమంలోకొల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర హిందూ సభ జిల్లా అధ్యక్షురాలిగా కపిలవాయి కల్పన ఎన్నిక

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త: రాష్ట్ర హిందూ సభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలుగా కపిలవాయి కల్పనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కర్నూల్ జిల్లా కేంద్రంలోని అపోహ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన హిందూరాష్ట్ర సభ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో భాగంగా రాష్ట్ర హిందూ సభ అధ్యక్షుడిగా రవికుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలిగా కపిలవాయి కల్పన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కపిలవాయి కల్పన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తెలంగాణలో రాష్ట్ర హిందూ సమాజాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తాననిఆమె అన్నారు.ఈ సమావేశ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సాయి లీల, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు అందరూ నమోదు చేసుకోవాలి

గద్వాల, జనవరి 12, ప్రభాతవార్త: రైతులు ఈనెల 15వ తేదీకి లోపుల ఫార్మర్ రిజిస్ట్రీలో యాప్ లో నమోదు చేసుకొని పీఎం కిసాన్ లబ్ధిని పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ తెలిపారు. సోమవారం గద్వాల మండలం వెంకంపేట రెవెన్యూ గ్రామంలోని నది అగ్రహారం గ్రామంలో రైతులతో సమావేశమై ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం లో ప్రతి అర్హ రైతుకు సంవత్సరానికి 6,000 నగదు లబ్ధి అందించబడుతుందని తెలిపారు.ఈ లబ్ధిని పొందడానికి రైతులు తప్పనిసరిగా ఈనెల 15వ తేదీకి ముందే ఫార్మర్ రిజిస్ట్రీయాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ ఆధార్ నంబరు లింక్ చేయబడిన ఫోన్ నంబరుతో ఫార్మర్ రిజిస్ట్రీలో పూర్తి హిస్టరీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా నమోదు అయిన ప్రతి రైతుకు 11 అంకెల యూనిక్ రిజిస్ట్రేషన్ నంబరు కల్పించబడుతుందని తెలిపారు.భవిష్యత్తులో పీఎం కిసాన్ లబ్ధి పొందడానికిఈ రిజిస్ట్రేషన్ నంబరుచాలా ముఖ్యమైనది తెలిపారు.కేవలం కేవైసీ చేయించిన, రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన రైతులకే లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఎతులు ఈనెల 15వ తేదీకి ముందే,తమ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చు లేదా మీసేవా కేంద్రాలు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నంబావి, జనవరి12 ప్రభాతవార్త: మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అనారోగ్య బాధిత లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తిరుపతయ్య ఆధ్వర్యంలో అందజేశారు. గ్రామంలో ఆరోగ్య సమస్యలవల్ల హాస్పిటల్‌లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేయడం జరిగింది. గ్రామానికి చెందిన మేకల బిచ్చన్న, మేకల మాధవిలకు సీఎం రేవంత్ రెడ్డి సహాయనిది నుంచి మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా లబ్ధిదారులకుఅందజేయడం జరిగింది.చెక్కులు పొందిన లబ్ధిదారులు మంత్రి జూపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.మాజీ సర్పంచ్ తిరుపతయ్య,మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విభీషణ్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు బీరయ్య,వేంకటేశ్వర్లు,రంగారెడ్డి, జె.వేంకటన్న, జె.మురళి,జె.కృష్ణయ్య,ఎస్.వేంకటేశ్వర్లు, బి.శీను ,బి.వేం కటేశ్వర్లు, యం.కురుమయ్య, యం.పేంట శంకర్, జె.శీను, పాల్గొన్నారు.

మద్దూరు మున్సిపాలిటీ తుది ఓటర్ల జాబితా విడుదల

మద్దూరు, జనవరి 12 ప్రభాతవార్త : మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సోమవారం అధికారికంగా విడుదల చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అభ్యంతరాల పరిశీలన, సవరణల అనంతరం ఈ తుది జాబితాను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12,701 మంది ఓటర్లు నమోదయ్యారు. ఇందులో స్త్రీ ఓటర్లు 6,530 మంది, పురుష ఓటర్లు 6,171 మంది ఉన్నట్లు కమిషనర్ వివరించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, నిస్పక్షపాతంగా రూపొందించామని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో చేర్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.తుది ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి గృహజ్యోతి పత్రాలు అందజేత

లింగాల, జనవరి12 ప్రభాతవార్త: నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సోమవారం లింగాల మండలంలో ప్రతి ఇంటికి గృహజ్యోతి పత్రాలను విద్యుత్ ఏఈ అప్పలనాయుడు అందజేశారు. ఈసందర్భంగా విద్యుత్ ఏఈ అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ ను అందిస్తుందని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో 9 వేల పైచిలుకు లబ్దిదారులు జీరో విద్యుత్ బిల్లులు పొందుతున్నారని తెలిపారు.జీరో బిల్లులురాని సంబంధించిన లబ్దిదారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఈవో, అర్చకులు

అలంపూర్ జనవరి12, ప్రభాతవార్త: ఈనెల 19.01.2026 నుండి 23.01.2026 వరకు నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవములకు 14.02.2026 నుండి 18.02.2026 వరకు నిర్వహించనున్న శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవములకు, తెలంగాణ ప్రభుత్వ గౌరవ ముఖ్య మంత్రి వర్యులు మాన్యశ్రీ ఏ.రేవంత్ రెడ్డిని, గౌరవ దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖని ఆహ్వానిస్తూ ఆలయఈ.ఓ.దీప్తి సోమవారం ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆలయాలలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆలయ ఈ.ఓ.దీప్తికి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలయ ఈ. ఓ.అర్చకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మరియు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను సత్కరించి ఆలయ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమము నందు ఆలయ అర్చకులు డి. కృష్ణమూర్తి శర్మ,వేద పండితులు డి. జానకిరాం శర్మ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కోసమే గ్రామసభ

లింగాల, జనవరి12 ప్రభాతవార్త: గ్రామాభివృద్ధి కోసమే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు అంబట్‌పల్లి సర్పంచ్ శ్రీవాణి ఆనంద్ రెడ్డి,అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ అన్నారు. సోమవారం లింగాల పరిధిలోని అంబట్ పల్లి, అప్పాయిపల్లి గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో మంచినీటి సమస్య,సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర అంశాలను గ్రామసభలో చర్చించారు. ఈసందర్భంగా అంబట్ పల్లి,అప్పాయిపల్లి సర్పంచులు శ్రీవాణి ఆనంద్ రెడ్డి,విజయకృష్ణ మాట్లాడుతూ గ్రామసభలో చర్చించిన అంశాలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.ఉపసర్పంచులు తిప్పరాజు మల్లేష్, బూసమోనవెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థలం కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోండి

నవాబుపేట, జనవరి 12 ప్రభాతవార్త : తనపేరు పై వున్న ఖాళీ స్థలాన్ని తప్పుడు ధృవపత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం నవాబ్ పేట మండల కేంద్రానికి చెందిన శ్రీరాములు స్థానిక పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేశారు. వివరాలు నవాబుపేట మండల కేంద్రంలోని వార్డు నెంబర్ 3లో ఫిర్యాదుదారు కొనుగోలు చేసిన స్థలం 233.88 గజాల ప్లాటు ను మండల కేంద్రానికి చెందిన మల్లేష్,నరసింహులు తనపై వ్యక్తిగత కక్షలతో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి కబ్జా చేసి ఇతర వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన ప్లాటుపై అక్ర మంగా నకిలీ ధృవపత్రాలు సృష్టించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఓటర్ జాబితా విడుదల చేసిన కమిషనర్

అలంపూర్ జనవరి12, ప్రభాతవార్త: అలంపూర్ మున్సిపాలిటీలోని త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా సోమవారం రోజు అలంపురం మున్సిపల్ కమిషనర్ శంకర్ సిబ్బంది తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఒకటవ వార్డు నుండి పదవ వార్డు వరకు తుది జాబితాను విడుదల చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు. మొత్తం 10 వార్డులలో మహిళలు 4940 మంది ఓటర్లు, 4681 పురుషులు, అదర్స్ ఒకటి, మొత్తం 9622 మంది ఓటర్లు ఉన్నారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

యూరియా ఇవ్వనోడు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తానని మా సోనియమ్మ మీద ఒట్టేసి చెబుతున్నాను మాయమాటలు చెప్పారని విమర్శించారు. భూ యజమానులకు మాత్రమే కెసిఆర్ రైతుబంధు ఇస్తున్నారని కౌలుదారులకు కూడా రైతుబంధు ఇస్తానని చెప్పారని అసలు ఇప్పుడు ఎవరినైనా పట్టించుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మీద ఒట్టేసి చెబుతున్నాను రైతు కూలీలకు ప్రతినెల రూ. 1000 ఇస్తానని చెప్పారని, అసలు ఇవ్వడం లేదని ఎన్ని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు ఒక్కక్షణం ఆలోచించాలని సూచించారు. ఎప్పుడు ఇస్తున్నాడో ఎప్పుడు ముంచుతున్నాడో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. ఇక్కడికి వచ్చినప్పుడల్లా పాలమూరు బిడ్డను అభివృద్ధి చేస్తాను అని చెబుతున్న రేవంత్ రెడ్డి 10% మిగిలిపోయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. రూ. 30 వేల కోట్లను ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ నెల 17న ఏ మొహం పెట్టుకొని పాలమూరుకు వస్తారని ఆయన చేసింది ఏంటో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. నార్లాపూర్, ఏదుల, కరివేనా, వట్టెం, ఉదండాపూర్ రిజర్వాయర్‌లలో 90 శాతం పనులను పూర్తి చేశామని, ఏనుగు బయటికి వెళ్ళింది కేవలం తోకనే మిగిలింది అనే రీతిలో ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు ఉన్నాయని అవి కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. నార్లపూర్‌లో ఒక పంపును 2023 సంవత్సరంలో ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. అప్పటివరకు పడావు ప్రాజెక్టులను కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులను సైతం పూర్తి చేసి రన్నింగ్ ప్రాజెక్టులుగా చేయడం జరిగిందన్నారు. ఒకనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతం మైగ్రేషన్ గా పేరుగాచ్చిందని కెసిఆర్ వచ్చాక ఇరిగేషన్ గా పేరు మార్చి ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని తెలిపారు. నాటు వేసే సమయానికి కెసిఆర్ 11 సార్లు రైతుబంధు 70 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.73 వేల కోట్లు జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కెసిఆర్ రూ.లక్ష 116 అందించి 15 లక్షల మంది ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేస్తే రేవంత్ రెడ్డి లక్ష 116 తో పాటు